# మౌన మేలనోయి! ఆ తిట్లు ఎక్కడోయి!!

రాష్ట్ర సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పెద్ద మనిషై పోయాడు. ఒక్కసారిగా అవతారం మార్చేసి బుద్ధావతారం అయిపోయాడు. నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకొనే వరకు కాంగ్రెస్ నాయకులపై తిట్ల దండకాల తోనే కాలం వెళ్లదీసే చంద్రమోహన్‌రెడ్డి గతవారం రోజులుగా ఎందుకో సైలెన్స్ అయిపోయాడు. కాంగ్రెస్ వారిని తిట్ట కుండా, తన అభివృద్ధి సోదిని మాత్రమే సభల్లో చెప్పుకుంటున్నాడు. చంద్ర మోహన్‌రెడ్డిలో ఈ ఆకస్మిక మార్పుకు కారణం ఏమిటో అంతు పట్టడం లేదు. గూడూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసిన సభ నుంచే ఆయనలో ఈ మార్పు కనిపిస్తోంది. ఈ కార్యక్రమాల ఏర్పాట్లలో ఛైర్‌పర్సన్ కల్పలతను దారుణంగా అవమానించిన విషయం తెలిసిందే. ఈ అవమాన భారంతో ఆమె వేదికపైనే ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంఘటన సంచలనం కలిగించింది. దీని తర్వాత ఎందుకో చంద్రమోహన్‌రెడ్డి మాటా పలుకు లేకుండా ఉండి పోయాడు. మామూలు పరిస్థితుల్లో అయితే, కల్పలత వ్యవ హారంపై ఆయన తన వాగ్ధాటితో చిలువలు పలువలు చేసి, తమ పార్టీ లేదా అధికారులు చేసిన పనిని సమర్థించుకొనే వారే. ఎందుకో ఆ పని చేయలేదు. ఆ తర్వాత కల్పలత ఆత్మహత్యా యత్నంపై జిల్లాలో పలు చోట్ల మంత్రికి వ్యతిరేకంగా నిరసనలు - ధర్నాలు - దిష్టి బొమ్మల దహనాలు జరిగాయి. అయినా ఆయన స్పం దించలేదు. బహుశా, కల్పలత విష యంలో తాను చేసింది దారుణ తప్పి దమని ఆయన భావించి ఉండవచ్చు. అందుకే తేలు కుట్టిన దొంగలా ఉండి పోయాడు. ఆ తర్వాత ఉదయగిరిలో ప్రజాసన్నిధి సభ జరిగింది. సూళ్లూరు పేట ప్రజా సన్నిధి సభ కన్నా అట్ట హాసంగానే ర్యాలీ, బహిరంగ సభ నిర్వ హించారు. మామూలు పరిస్థితుల్లో అయితే ఆ ర్యాలీని, జనాన్ని చూసి చంద్రమోహన్‌రెడ్డికి పూనకం వచ్చి, కాంగ్రెస్‌పై ఒంటి కాలుపై విమర్శనా స్త్రాలు సంధించే వాడే. అయితే ఎందుకో బుద్ధిమంతుడై పోయి తమ పార్టీ 'ప్రోగ్రెస్ రిపోర్టు పైనే చందమామ కథలు చెప్పి సభ ముగించేశాడు. ఆ తర్వాత నెల్లూరులో డీఎఫ్ఐడీ పనుల ఆవిష్కరణ పేరుతో సభ జరిగింది. నెల్లూరుకు డీఎఫ్ఐడీ నిధులు వచ్చాయో లేదో తెలి యదు కానీ ఆవిష్కరణ పేరుతో ఉత్తుత్తి సభను మాత్రం ఏర్పాటు చేశారు.

ఈ సభలో చంద్రమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌పై, ముఖ్యంగా వివేకానందరెడ్డిపై కత్తులు నూరుతాడని అందరూ భావించారు. పాపం, వివేకా కూడా దానికి సిద్ధమై మరుసటి రోజున విలేకరుల సమావేశం కూడా ఏర్పాటు చేసుకున్నారు. చంద్ర మోహన్‌రెడ్డి తనను తిట్టే తిట్లను చెవులారా వినేందుకు శిష్య బృందం చేత సెల్‌ఫోన్ కూడా పంపాడట. మంత్రి తిట్ల దండకాన్ని తాను స్వయంగా విని, అదే స్థాయిలో స్పందించాలన్నది ఆయన ప్రయత్నం. అయితే ఈ సభలోనూ చంద్రమోహన్‌రెడ్డి వెజిటేరియన్‌గానే వుండిపోయాడు. తాను తిట్టకపోవడమే కాదు, తన వారినీ విమర్శల జోలికి పోవద్దని వారించాడు. మంత్రి ఇలా ఎందుకు మారిపోయాడని కొందరు కౌన్సిలర్లు చెవులు కొరుక్కున్నారు. వివేకాను తిట్టడం ఎందుకు, మళ్లీ అన వ్యాంగా తిట్టించుకోవడం ఎందుకని మంత్రివర్యులు తిట్ల పంచాంగాన్ని బుట్టలో పారేశాడని మరికొందరు అభిప్రాయపడ్డారు. అవన్నీ ఒక ఎత్తయితే అల్లూరులో చంద్రమోహన్‌రెడ్డి పర్య టనలో అసలు ఆదాల ఊసే ఎత్తక పోవడం కాంగ్రెస్‌పై విమర్శల జోలికి పోకపోవడం మరో వింత. సుదీర్ఘ కాలం తర్వాత అల్లూరు బరిలో అడుగుపెట్టిన చంద్ర మోహన్‌రెడ్డి, అక్కడ సభలలో కత్తి దూస్తాడని, చీల్చి చెండాడుతాడని భావించిన వారికి, నిరాశే ఎదురైంది.


నెల్లూరు బాలభవన్‌లోని సంగీతం మాస్టర్ కె.ఈశ్వరరావుకు హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గానకళా విశారద బిరుదు ప్రదానం చేస్తున్న డాక్టర్ సినారె, కర్నాటక మాజీ గవర్నర్ రమాదేవి, డైరెక్టర్ రాజా తదితరులు.

## అమ్మో! మన వివేకా వచ్చాడు!!

అమ్మో! మన వివేకా వచ్చాడు!!

రా నాయనా! రా! కూర్చో నువ్వొచ్చావు ఎంతో సంతోషం.

నేను రాకుండా ఉంటానా? మీరు పిలవకున్నా వస్తా?? మనం మనం ఒక వీధి వాళ్లం!!

రా అయ్యా! నీకు ఇష్టమని తలకాయ కూర చేశా, నువ్వు తింటావని గేర కాళ్ల పులుసు పెట్టించా!!

తిను బాగా తిను!!

ఇంకొంచెం తిను!!!

సిగ్గు పడొద్దు! ఇవన్నీ నీకు ఇష్ట మనే చేశాను. అంటూ ఒక తెలుగుదేశం నేత ఇంటిలో జరిగిన ఈ డ్రామాతో ఆ ప్రక్కనే వున్న తెలుగుదేశం కౌన్సి లర్లకు అన్నం తినకుండానే వాంతు లొచ్చినంత పనై అక్కడ నుంచి చల్లగా జారు కున్నారు. ఈ కాపు వీధి వాళ్లను నమ్మ కూడదు. నిన్న మొన్నటి వరకు తిట్టుకున్నారు. ఎదురుపడితే చంపు కుంటామన్న స్థాయిలో హుంకరించు కున్నారు. ఇప్పుడేమో, ఆయన కనపడితే నీకిష్టమని ఇన్ని కూరలు చేశామంటూ గందరగోళం చేశారంటూ ఆ తెలుగు కౌన్సిలర్లు పళ్లు పట, పట కొరికారు. ఈ అరుదైన అద్భుత సన్నివేశం చూసి, ఇక అక్కడ తినలేక హోటల్ కెళ్లి తిని ఇళ్లకెళ్లారట పాపం! ఆ తెలుగు కౌన్సి లర్లు.


**అభినందనలు**

మాకత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు

**వికాస్ మోడల్ హైస్కూల్**

గాంధీనగర్, బుచ్చిరెడ్డిపాళెం

యాజమాన్యం వారు 8వ వార్షికోత్సవం జరుపుకొంటున్న శుభ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ

| పి.వి. రామకృష్ణ | సిద్ధార్థ జూనియర్ కాలేజి | జి.శ్రీనివాసులు |
|---|---|---|
| టీచర్, బుచ్చిరెడ్డిపాళెం | బుచ్చిరెడ్డిపాళెం | అపస్, ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డిపాళెం |

అన్నీ ప్రముఖ కంపెనీల మందులు లభించును

**వివేకా మెడికల్స్**

పొగతోట, నెల్లూరు

ఫోన్: 2327691

# రెటీనా వ్యాధిగ్రస్తులకు శుభవార్త


FUNDUS CAMERA

★ మీరు డయాబెటిక్ రెటినోపతితో బాధపడుతున్నారా!!

★ మీరు రెటినా వ్యాధి నిర్ధారణకై FFA - FUNDUS FLUORESCEIN ANGIOGRAPHY చేయించుకోవాలనుకున్నారా!!!

★ మీరు రెటినా వ్యాధికై, PHOTO COAGULATION - LASER చికిత్సకై ఎదురు చూస్తున్నారా!!!


DIODE LASER

అయితే... అత్యంత అధునాతనమైన...

"TOPCON TRC-50 FUNDUS FLUORESCEIN ANGIOGRAM UNIT WITH IMAGENET"

మరియు "IREDEX MEDICAL OCULIGHT GREEN LASER"

ఇపుడు... అందరికీ అందుబాటులో...

"మోడరన్ 'ఐ' హాస్పిటల్ & రిసర్చ్ సెంటర్, నెల్లూరు" లో...!

| డా॥ పి.ఎల్.రావు | డా॥ శ్రీమతి పి. భారతి | డా॥ ఓ. గోపాలకృష్ణ |
|---|---|---|
| M.S., F.P.S.M., (Madurai) | D.O.(Madurai) F.A.M.S., F.P.M.S.(USA) | M.S., F.A.C.S., (USA) |

MODERN EYE HOSPITAL
A MISSION FOR VISION

**మోడరన్ 'ఐ' హాస్పిటల్ & రిసర్చ్ సెంటర్**

వెంకటరమణ హోటల్ ప్రక్కవీధి, పొగతోట, నెల్లూరు - 524 001.

Ph: (0861) 2324868, 2306015. www.moderneyehospital.org

# నెల్లూరు నలుమూలల్లో విశేషాలు

## సమాచార మంత్రి

రాష్ట్ర సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 8తేది నెల్లూరు వస్తారు. మధ్యాహ్నం వరకు నెల్లూరు పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనల్లో పాల్గొని, ఆ తర్వాత అల్లూరు వెళ్తారు. 9తేది జడ్పీ సమావేశంలో పాల్గొనే మంత్రి, 10తేది కూడా నెల్లూరులోనే వుంటారు.

## ఆదాల ప్రవేశ సభకు అతిరథ మహారథులు

ఈ నెల 13తేది మాజీ మంత్రి, అల్లూరు మాజీ ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రవేశోత్సవ సభకు పార్టీ అతిరథ మహారథులంతా తరలి వస్తున్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి గులాంనబీ ఆజాద్, పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి, సిఎల్పీ మాజీ నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డిలతోపాటు, జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలంతా హాజరవుతారు. ఈ సభ విఆర్ కాలేజి గ్రౌండ్‌లో జరుగుతుంది.

## జడ్పీ సమావేశం 9న

నెల్లూరు జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం 9తేది ఉదయం 10గంటలకు జడ్పీ మీటింగ్ హాలులో జరుగుతుంది. జడ్పీ సభ్యులను సమావేశానికి రమ్మంటున్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి టి.కె.గిరీష్.

## ఇంద్ర ధనుస్సు ఏడో రంగు పుస్తకావిష్కరణ

జమీన్‌రైతు పూర్వ సంపాదక వర్గ సభ్యుడు పెన్నేపల్లి గోపాలకృష్ణ (గోపి) వ్రాసిన పరిశోధనాత్మక పుస్తకం 'ఇంద్ర ధనస్సు ఏడో రంగు' ఆవిష్కరణ సభ 9తేది నెల్లూరులో జరుగుతుంది. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల మీటింగ్ హాలులో సాయంత్రం జరిగే ఈ సభకు నెల్లూరు డాక్టర్ల కుల పెద్ద డాక్టర్ శేషారెడ్డి అధ్యక్షత వహిస్తారు. జవహర్ భారతి రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.పట్టాభి రామిరెడ్డి ఈ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. హైదరాబాద్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వకుళాభరణం రామకృష్ణ పుస్తకాన్ని సమీక్షిస్తారు. ఈ కార్యక్రమాన్ని సొసైటి ఫర్ సోషల్ ఛేంజ్ సంస్థ ఏర్పాటు చేస్తుంది. సాహిత్యాభిమానులందరినీ ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నారు నిర్వాహకులు.

## బిజెపి ఆనందం

బిజెపి జాతీయ అధ్యక్షునిగా నెల్లూరీయుడు వెంకయ్య నాయుడు రెండవసారి ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ కార్యకర్తలు 6తేది సంబరం చేసుకొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సురేష్‌రెడ్డి నేతృత్వంలో పట్టణంలో ప్రదర్శన చేసి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. మిడతల రమేష్ నేతృత్వంలో మరో బృందం గాంధీబొమ్మ సెంటర్‌లోని వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు.

వెంకటాచలంలో అల్లూరు మస్తాన్ నాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో వెయ్యి మంది పేదలకు బెడ్ షీట్లను అల్లూరు భాస్కర నాయుడు పంచి పెట్టారు.

## జిల్లాలో మూడు స్థానాలకు సిపిఎం పోటీ

జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాలకు సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.వి.రాఘవులు చెప్పారు. ఈ రోజు (6తేది) సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు, కోవూరు, సర్వేపల్లి అసెంబ్లీ స్థానాల నుంచి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేయాలన్న యోచన వుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముప్పై అసెంబ్లీ స్థానాలు, మూడు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి తమ పార్టీ పోటీ చేయాలన్న నిర్ణయం తీసుకొన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదిరితే పోటీ చేసే స్థానాల విషయంలో మార్పు చేర్పులుంటాయన్నారు.

## అవమానభారంతో ఆత్మహత్య

తీసుకొన్న అప్పు చెల్లించలేదని నలుగురి ముందు నిలదీసి అడిగేసరికి భరించలేక ఒక మహిళ ఆత్మహత్య చేసుకొన్న సంఘటన 4తేది నెల్లూరు భక్తవత్సలనగర్‌లో జరిగింది. అమ్మణి భాయి (42) కుటుంబ పరిస్థితులు బాగోలేక చుట్టు ప్రక్కల వారి దగ్గర అప్పు చేసింది. చెల్లించలేని పరిస్థితుల నడుమ, సూటిపోటి మాటలు భరించలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది.

## నెల్లూరులో దాగిన కిరాయి హంతకుడు

నెల్లూరు జెండావీధిలో దాగి వుండిన ప్రకాశం జిల్లాకు చెందిన కిరాయి హంతకుడు బాపను ఆ జిల్లా పోలీసులు ఈ వారంలో అరెస్ట్ చేశారు. బాప ప్రకాశం జిల్లాలో జరిగిన పలు హత్య కేసులలో నిందితుడు. అతను నెల్లూరులో దాగున్నాడని ప్రకాశం జిల్లా పోలీసులు పోలీడి అందించినా పట్టణ పోలీసులు మౌనంగానే వున్నారు. ఈ విషయమై పట్టణ ఎస్‌ఐలను ఇటీవల జరిగిన క్రైం మీటింగ్‌లో ఎస్పీ మందలించినట్లు తెలిసింది.

## గోవులకు ట్రాఫిక్ పోలీసుల శిక్ష

నెల్లూరు టౌన్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్న గోవులను తిరుపతిలోని అడవులకు తరలించాలని ట్రాఫిక్ పోలీసులు రంగం సిద్ధం చేశారు. పట్టణ ట్రాఫిక్‌కు 200 గోవులు గండంగా తయారవుతున్నాయి. గతంలోనూ 150 గోవులను లారీలకు ఎక్కించి రాపూరు అడవుల్లో ట్రాఫిక్ పోలీసులు వదిలేసి వచ్చారు.

## గూడూరు దేవస్థానం వివరణ

జనవరి 23తేది జమీన్‌రైతు సంచికలో జారులా? పూజారులా? శీర్షికతో ప్రచురితమైన వార్తకు గూడూరు నారాయణమ్మ దేవస్థానం నిర్వాహకులు వివరణ పంపారు. తమ దేవస్థానంలో తప్పుడు పనులేవి జరగడం లేదన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం

జిల్లా కాంగ్రెస్ పార్టీ సర్వ సభ్య సమావేశం ఫిబ్రవరి 2తేది ఇందిరా భవన్‌లో డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఫిబ్రవరి 12తేది కడపలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులను పంపాలని తీర్మానించారు. 13తేది నెల్లూరులోని సెంట్రల్ బ్యాంక్ ఆవరణలో జరిగే మైనార్టీ సదస్సును జయప్రదం చేయను విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. 15తేది బుచ్చిరెడ్డిపాళెంలో నిర్వహించ తలపెట్టిన జిల్లా యువజన కాంగ్రెస్ సదస్సు, 16తేది ఉదయగిరిలో నిర్వహింపతలపెట్టిన బహిరంగ సభ విషయమై పార్టీ కార్యవర్గ సభ్యులు నిశితంగా చర్చించారు.




## ఉత్తరక్రియలు

నా భార్య

**తూపిలి రామమ్మ** గారు

తేది 04-02-2004, బుధవారంనాడు స్వర్గస్తులైనారు. వారి **"పెద్దకర్మ"** 14-02-2004, శనివారం ఉదయం నెల్లూరు జిల్లా, లేగుంటపాడు గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

ఇట్లు

**తూపిలి సుబ్బరామిరెడ్డి** (భర్త)

తూపిలి కృష్ణారెడ్డి (కుమారుడు) - దేవసేన (కోడలు)

కుమార్తెలు -

నీలపరెడ్డి సుగుణమ్మ - ——

చెన్నారెడ్డి మంజులమ్మ - ——

జక్కా సౌదామిని - జె.యస్.రెడ్డి (అల్లుడు)

(జక్కా శ్రీనివాసులురెడ్డి)

మరియు

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రు

RR Ads.

## ఎటిఎం

7వ పేజీ తరువాయి

కార్లకు ఈ విషయం తెలిసినా ఇంత వరకు పట్టించుకోలేదు. ఎటిఎంను దేశంలోని అన్ని ప్రాంతాలకు లింక్ చేయకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. నవంబరు నుంచి కావలి బయట ప్రాంతాలలో డబ్బును డ్రా చేసుకోలేక పోయామని ఖాతాదారులు వాపోతున్నారు. కావలిలోని అప్‌లింకింగ్ యాంటినాను 'కోతులు' త్రిప్పివేసిన కారణంగా ఈ సమస్య తలెత్తిందని అధికారులు అడిగినవారికి సంజాయిషీ యిస్తున్నారు. మళ్లీ డిశంబరు నెల నుండి ఎటిఎం పని చేయడం ఆగిపోయింది. దీనికి కారణంగా ఎటిఎం మిషన్లో 'ఎలుక' దూరిందని అధికారులు సెలవిచ్చారు. చెత్తాచెదారం, అరటి అంగళ్లుండే ప్రాంతంలో ఎటిఎంను ఏర్పాటు చేయడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని ఖాతాదారులు వాపోతున్నా, బ్యాంకు అధికారులలో స్పందన కరువైంది.

## జొన్నవాడలో వూరుతున్న అవినీతి వూట

జొన్నవాడ దేవస్థానంలో త్రవ్వేకొద్దీ అవినీతి ఊట వూరుతుంది. గతంలో చీరల కుంభకోణం, అమ్మవారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పథకాలలో అవకతవకలు బయటపడ్డాయి. తాజాగా టిక్కెట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అమ్మవారిని దర్శించుకొనేందుకు 10రూపాయల నుంచి 5 వందల వరకు వివిధ రకాల పూజల కోసం టిక్కెట్ల అమ్మకాలు చేస్తున్నది దేవస్థానం. వీటిని సైతం నకిలీవి ముద్రించి భక్తులకు అంటగడుతున్నాడు సాక్షాత్తు దేవస్థానంలో పని చేసే సూపరింటెండెంట్ ప్రసాద్. ఇతనికి కామాంధుడనే నిక్ నేమ్ కూడా వుంది. దేవస్థానానికి వచ్చే మహిళా భక్తులను లైంగికంగా ఇబ్బంది పెడుతున్నాడని ఇప్పటికే ఇతనిపై పలు ఫిర్యాదులున్నాయి. గతంలో ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మళ్లీ ఎందువల్లో ఇతడ్ని మళ్లీ ఇక్కడే వేశారు. దీంతో ఇతను ఆడింది ఆటగా వుంది. ప్రసాద్ దొంగ టిక్కెట్లను ముద్రిస్తున్నాడంటే ఇతని అవినీతి ఏ మేరకు విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు. ఇది కాక నెల్లూరుకు చెందిన దంపతులు అమ్మవారికి నగలు కాని, ఏదైనా మంచి కార్యక్రమం చేపట్టమని 30వేలు ఈ ప్రబుద్ధుడి చేతికి ఇచ్చారు. ఇట లేదు రశీదు మళ్లీ యిస్తానని ఆ 30వేలు స్వాహా చేసేశాడు. దీంతో విషయం తెలిసిన ఆ దంపతులు గట్టిగా డబ్బులు అడిగేసరికి జొన్నవాడ నుంచి పరారయ్యాడు. సదరు సూపరింటెండెంట్ అవినీతి ప్రస్తుతానికి తెలిసింది ఈ రెండు మాత్రమే. తెలియకుండా ఎన్ని ఘన కార్యాలు చేసి వున్నాడో విచారిస్తే గాని బయటపడవు. ఇతను చూసే దానికి పరమ సాత్వికుడు లైఫులో కనిపిస్తాడు.

ఇతడి గూర్చి పట్టించుకొనేందుకు ఇఓకు తీరిక లేదు. ఎందుకంటే ఆయన అంగడి సర్దుకొనే లోపల సమయం అయిపోతుంది. ఇక మిగతాది పాలక మండలి. వీరిలో ఛైర్మన్, మట్టితిన్న పాము వలె ఉంటాడు. ఏ స్థాయిలో అవినీతి జరిగినా పట్టించుకోడు. ఇక మిగిలింది ధర్మకర్తలు. వీరిలో నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఇప్పగుంట సుగుణమ్మ తరచూ దేవస్థానానికి వస్తుంటారు. వీరిద్దరు ఏమి చెయ్యాలన్నా ఇఓ, ఛైర్మన్ అనుమతి కావాలి. మిగిలిన ధర్మకర్తలు ఎప్పుడూ దేవస్థానానికి రారు. జిల్లా అధికారులు స్పందించి జొన్నవాడలో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలపై విచారణ జరిపించాల్సి వుంది.

## ఓట్ల గోల్మాల్

7వ పేజీ తరువాయి

పోయిందని ఫిర్యాదు చేశారు. తొలగింపబడిన ఓట్లలో ఎక్కువ ఓట్లు కాంగ్రెస్‌వి కావడంతో, గ్రంధి అయోమయంలో పడ్డారు. దీనితో ఓటర్ల లిస్టులు సరిచూడమని ఆయన అధికారులకు సూచించారు. దాదాపు ఐదు వేల మంది కాంగ్రెస్ కార్యకర్తల ఓట్లు గల్లంతయ్యాయని 'గ్రంధి' వాపోయారు. ఉన్నతాధికారుల సూచన మేరకు తాము నిక్కచ్చిగా వ్యవహరించామని అధికారులు చెప్తున్నారు. ఛైర్మన్ గ్రంధి ఏకంగా యింటింటికి వెళ్లి ఓటు కోల్పోయిన వారిని పరామర్శిస్తున్నారు. వీరందరిని తిరిగి అర్హులుగా గుర్తిస్తే తిరిగి ఓటు హక్కు వచ్చే సంగతేమో కానీ, ఎక్కడికి వెళ్లినాతు గోబి ఎక్కువగా వుంది.




# స్వాగతం! సుస్వాగతం!!





శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆవర్తన మంత్రివర్యులు | శ్రీమతి ఉక్కాల రాజేశ్వరమ్మ, పార్లమెంటు సభ్యురాలు | శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోవూరు | శ్రీ వంటేరు వేణుగోపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కావలి | శ్రీ కంభం విజయరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉదయగిరి | శ్రీ బల్లి దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గూడూరు



శ్రీ పరసా రత్నం, మాజీ ఎమ్మెల్యే కోవూరు | శ్రీమతి టి. శారద, టి.డి.పి. ఇన్‌ఛార్జ్, వెంకటగిరి | శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టి.డి.పి. ఇన్‌ఛార్జ్, ఆత్మకూరు | శ్రీ బీదా రవిచంద్ర, టి.డి.పి. ఇన్‌ఛార్జ్, అల్లూరు | శ్రీ ఎం. గోపాలకృష్ణయ్య చౌదరి, టి.డి.పి. ఇన్‌ఛార్జ్, నెల్లూరు

శ్రీ పెంచెల నరశింహస్వామి ఆశీస్సులతో తేది 9-2-2004 సోమవారం రాపూరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే తెలుగుదేశం ప్రజా సన్నిధి యాత్రకు విచ్చేస్తున్న మంత్రివర్యులు గౌ॥ శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,

శ్రీమతి ఉక్కాల రాజేశ్వరమ్మ,
శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,
శ్రీ వంటేరు వేణుగోపాలరెడ్డి,
శ్రీ కంభం విజయరామిరెడ్డి,
శ్రీ బల్లి దుర్గాప్రసాద్,
శ్రీ పరసా రత్నం,
శ్రీమతి టి. శారద,
శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు,
శ్రీ బీదా రవిచంద్ర,
శ్రీ ఎం.గోపాలకృష్ణయ్య చౌదరి గార్లకు

మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయికులు, సభ్యులు, కార్యకర్తలకు స్వాగత సుమాంజలి!

వేదిక : రాపూరు పాత బస్టాండ్ ఆవరణలో
సమయం : సాయంత్రం 5 గం॥లకు



ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి
జిల్లా టిడిపి అధ్యక్షులు



# శుభాకాంక్షలు

తలవంచని కలం యోధుడు, మాకు మార్గదర్శకుడు,
అంకురిత దీక్షాదక్షతలతో జమీన్‌రైతును పత్రికా ప్రపంచంలో ధ్రువ తారగా నిలిపిన
**శ్రీ నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ గారు**
కేంద్ర చలన చిత్రాల సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమితులైన శుభవేళ అభినందన మందార మాల.

మీ అభిమాని
**ఆళ్ల సాంబశివారెడ్డి**
శివప్రాసెస్ & స్క్రీన్ ప్రింటింగ్
16/64, తిప్పరాజువారివీధి, నెల్లూరు - 1.
ఫోన్: 0861 - 2335147


Edited, Printed and Published by N. Dolendra Prasad Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore